World Kidney Day

12 March 2015

ప్రెస్ విడుదల

ఆంక్షలు

# అందరికీ మూత్రపిండాల ఆరోగ్యం

## ప్రపంచం మూత్రపిండాల దినం 10వ వార్షికోత్సవం–ఒక గ్లాస్ నీరు ఇచ్చి కార్యక్రమాన్ని జరుపుకోండి!

బ్రజెల్స్, ఫిబ్రవరి 23, 2015 – మార్చి 12 గురువారం రోజున మనము ప్రపంచం మూత్రపిండాల దినం 10వ వార్షికోత్సవం జరుపుకొంటున్నాము. ప్రపంచవ్యాప్తంగా మూత్రపిండాల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన అత్యంత విస్తృతంగా జరుపుకుంటున్న కార్యక్రమం. ప్రపంచ మూత్రపిండాల దినం ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ (ISN) మరియు ఇంటర్నేషనల్ ఫెడ్రేషన్ ఆఫ్ కిడ్నీ ఫౌండేషన్ (IFKF) అను ఈ రెండు సంస్థల యొక్క సమిష్టి కృషి వలన ప్రారంభించబడినది. ఈ సంవత్సరపు విషయమైన అందరికీ మూత్రపిండాల ఆరోగ్యం అను అంశం మూత్రపిండాల వ్యాధుల వలన కలుగు ప్రమాదం మరియు చికిత్స విషయంలో మనమందరమూ సమానం కాదనే విషయాన్ని గుర్తు చేస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా 10% మంది ప్రజలకు కొంత మూత్రపిండాల లోపం కలిగియున్నారు, మూత్రిపిండాల వ్యాధుల వలన కలుగు హాని గురించిన అవగాహన పెంపొందించుటకు లక్ష్యం ఇంకా చాలా దూరం ఉంది. రాబోయే దశాబ్దంలో దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులు 17% పెరిగే అవకాశం ఉందని అంచనాను ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు ఇతర సంస్థలు అంతర్జాతీయ ప్రజా సమస్యగా గుర్తించినవి.

కొన్ని దేశాలలో జీవించు అధిక మరియు అధమ ఆదాయ వర్గాలకు చెందిన ప్రజలు వారి యొక్క సంప్రదాయ మూలాలు, సాంఘిక ఆర్ధిక స్థితితగులను అనుసరించి ఇతరుల కంటే ఎక్కువ ప్రమాధకరమైన పరిస్థితుల్లో ఉన్నారు. మూత్రపిండాల మార్పిడి చికిత్స చాలా అధిక వ్యయముతో కూడుకున్న చికిత్స అయినందున ప్రధాన ప్రజా ఆరోగ్య సమస్య అయి ఉన్నది. ఆఫ్రికా, అమెరికన్, భారత, ఇస్పానిక్, అసియా లేక ఆదిమవాస ప్రజానీకం తీవ్ర దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులకు మూల కారణాలైన మధుమేహం మరియు అధిక రక్త పోటు వ్యాధుల నుండి ఎక్కువగా బాధపడుతున్నారు. కావున, ఈ ప్రజానీకం తీవ్ర మూత్రపిండాల వ్యాధులు మరియు చివరికి మూత్రపిండాల వైఫల్యం వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. ఉదాహరణకు, అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికన్ పౌరులు 3 రెట్లు అధికంగా మూత్రపిండాల వ్యాధులకు గురి అవుచున్నారు. స్థానికులతో పోల్చిన యెడల ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికన్ పౌరులలో అధిక సగటు రక్తపోటు కలిగి యుక్త వయసులోనే దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధి, గుండె పోటు మరియు గుండె వ్యాధుల వంటి రుగ్మతలకు అధికంగా గురి అవుచున్నారు.

అధనంగా, దుర్లభమైన ప్రజానీకంలో కలుగు దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులకు అనేక ముఖ్య అంశాలు మరియు సవాళ్ళు ఉన్నవి: వాటిలో లోపించిన నీటి శుభ్రత, జలీకరణ లోపం, అనరోగ్యకరమైన ఆహారం మరియు పానీయాల వినియోగం, భాషా అడ్డంకులు, విద్య మరియు అక్షరాస్యత స్థాయి, అధమ రాబడి, నిరుద్యోగం, తగిన ఆరోగ్య భీమా లేకపోవుట, మరియు కొన్ని సాంఘిక నిర్దిష్ట నమ్మకాలు మరియు ఆచారాలు – ఇవి కొన్ని మాత్రమే ఉదహరించడమైనది.

ప్రపంచ మూత్రపిండాల దినం స్టీరింగ్ కమిటీ సహ–అధ్యక్షులు డా.. గులర్మో గార్షియా తగిన సదుపాయాలు లేని దేశంలో ఈ సమస్యను ఏవిధంగా ఎదుర్కొనాలి అనే విషయాన్ని మనకు గుర్తు చేస్తున్నారు. ఉదాహరణకు మెక్సికో దేశంలో ఈ మూత్రపిండాల వ్యాధి యొక అంతు చూడాలంటే చాలా విషాదకరమైన విషయం. మీకు సాంఘిక రక్షణ లేని యెడల, మీకు ప్రయివేట్ బీమా లేని యెడల మీరు చనిపోవలసిందే.

ప్రపంచ మూత్రపిండాల దినం రోజున, ఒక గ్లాస్ నీరు త్రాగండి మిరయు మరొకటి ఇతరులకు ఇవ్వండి – మూత్రపిండాల దినానికి మీ యొక్క సమర్ధనను తెలుపుటకు అనేక మార్గాలు ఉన్నవి: మార్చి 12వ తేదీ, 2015 రోజున మేము పూర్తి పౌర సంఘాన్ని, ప్రభుత్వాలు, ఆరోగ్య నిపుణులు మరియు రోగులను ఆహ్వానించి వారి మూత్రపిండాల కొరకు ఒక గ్లాస్ నీరు త్రాగి మరొక గ్లాస్ వారి కుటుంబ సభ్యుకు, స్నేహితులు మరియు సహ కార్మికులకు ఇవ్వండి అని మేము మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మూత్రపిండాల వ్యాధుల వలన కలుగు ప్రమాదాలు, విప్పత్తులు మరియు సమస్యల పట్ల అవగాహన పెంపొందించుకొనుటకు ఇది ఒక సాంకేతిక సంజ్ఞ మరియు సంభాషణ ఆరంభం మరియు ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధిని నివారించుటకు ఇది సామాన్య విధానం – ప్రజలు వారి జీవనశైలి ఎన్నిక పట్ల మరింత జాగృతి పెంచుటకు అవకాశం కలదు.

ఈ ప్రపంచ మూత్రపిండాల దినం స్టీరింగ్ కమిటి **ISN** సహాధ్యక్షులు డా.. ఫిలిప్ లి గారు మూత్రపిండాల సమాజం మొత్తాన్ని ఈ అంతర్జాతీయ ఉత్సవంలో పాల్గొనవలసినదిగా పిలిచినారు: మీరు ఎవ్వరైననూ, ఏ ప్రాంతానికి చెందిన వారైననూ మార్చి 12వ తేదీనా ఒక గ్లాస్ నీరు పంచుకొనుట ద్వారా మూత్రపిండాల ముఖ్య అవయవాలని మరియు వాటి పట్ల శ్రద్ధ అత్యంత అవసరమనే విషయాన్ని గుర్తు చేసుకొనుటకు ఉపకరిస్తుంది. ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకొనుటకు అడుగులు వేయుట ద్వారా ముందుగా రోగాన్ని గుర్తించిన యెడల స్పష్టంగా మూత్రపిండాల వ్యాధుల వలన కలుగు హానిని తగ్గించుకొనుటకు అవకాశం కలదు.

నీరు మీ మూత్రపిండాలను రక్షించవచ్చును, అయినప్పటికీ త్రాగు నీరు దీర్ఘకాలిక వ్యాధులను నివారిస్తుందనే శాస్త్రీయ ఆధారం ఏమీ లేదు.

**ఒక ఎదుగుతున్న అంతర్జతీయ ఆన్‌లైన్ ప్రచారం** – దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులకు వ్యతిరేకంగా చేయు పోరాటంలో ఆన్‌లైన్ ద్వారా పాల్గొని మా మూత్రిండాల సమాజాన్ని ప్రోత్సహించి గత సంవత్సరం మాకు అద్భుతమైన స్పందన లభించింది. ప్రపంచ మూత్రపిండాల దినం యొక్క కార్యక్రమాలకు సంబంధించన మరింత సమాచారము కొరకు – http://www.worldkidneyday.org/ వెబ్‌సైట్ చూడండి.

పాల్గొనదలచినవారు వారి సందేశాలు మరియు ఫోటోలను #glassofwater మరియు #isupportwkd ఉపయోగించి పంపండి.

మా ప్రచారం ఆన్‌లైన్‌లో చూడవచ్చును:

**ప్రపంచ మూత్రపిండాల దినం యొక్క నిర్వాహకుల గురించి:**

ప్రపంచ మూత్రపిండాల దినం ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ (ISN) మరియు ఇంటర్నేషనల్ ఫెడ్రేషన్ ఆఫ్ కిడ్నీ ఫౌండేషన్ (IFKF) అను ఈ రెండు సంస్థల యొక్క సమిష్టి కృషి వలన ప్రారంభించబడినది.

1960వ సంవత్సరంలో స్థాపించబడిన ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ (ISN) అను సంస్థ ప్రపంచవ్యాప్తంగా మూత్రపిండాల వ్యాధులను అభివృద్ధి చెందుతున్న మరియు అభివృద్ధి చెందిన ప్రపంచంలో మూత్రపిండాల వ్యాధులను గుర్తింపు, చికిత్స మరియు నివారణ కొరకు అంకితమైన లాభార్జన లేని స్వచ్ఛంధ సంస్థ. తమ అంతర్జాతీయ నెట్‌వర్క్ మరియు కార్యక్రమాల ద్వారా ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ అభివృద్ధి మూత్రపిండాల వ్యాధులకు వ్యాతిరేకంగా పోరాటం చేసి చికిత్స చేయుచూ అభివృద్ధి చెందుతున్న మరియు చెందిన ప్రపంచాలను దగ్గరకు తీసుకువచ్చి సమిష్టి కృషి చేస్తుంది.

మరింత సమాచారం కొరకు www.theisn.org వెబ్ సైట్ చూడండి.

**ఇంటర్నేషనల్ ఫెడ్రేషన్ ఆఫ్ కిడ్నీ ఫౌండేషన్ (IFKF)** అను సంస్థ 1999వ సంవత్సరంలో స్థాపించబడి, ప్రస్తుతం 63 మూత్రపిండాల ఫౌండేషన్‌లలో సభ్యత్వం మరియు 41 దేశాలలో రోగి వర్గాలు కలిగి ఉన్నవి. మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు/రోగుల యొక్క ఆరోగ్యం మరియు జీవణ నాణ్యతను మెరుగుపరచుటకు పోరాడు సంస్థ; చికిత్స మరియు శ్రద్ధతో ఉత్తమ ప్రమాణాలను నిర్వహిస్తుంది; మూత్రపిండాల ఫౌండేషన్ లేని దేశాలలో అట్టి ఫౌండేషన్ సంస్థలను స్థాపించుటకు సహాయపడు సంస్థ; వారి సభ్యులకు విద్య కార్యక్రమాలు అందించును మరియు మూత్రపిండాల వ్యాధులపై పరిశోధనను ప్రోత్సహిస్తుంది.

మరింత సమాచారం కొరకు చూడండి www.ifkf.org

**ప్రపంచ మూత్రపిండాల దినం అధికారిక భాగస్వాములు:**

ప్రపంచ మూత్రపిండాల దినం ఈ అంతర్జాతీయ కార్యాచరణ దినాన్ని జరుపుకొనుటకు తమ ఉదార మద్దతు ద్వారా సహాయ పడిన అంతర్జాతీయ కార్పొరేట్ భాగస్వాములకు మా ధన్యవాదాలు.

- మాయొక్క ప్రపంచ మూత్రపిండాల దినం భాగస్వాములు:

abbvie AstraZeneca DANONE SANOFI RENAL

- మాయొక్క ప్రపంచ మూత్రపిండాల దినం మద్దతుదారులు.

ALEXION AMGEN

- మాయొక్క ప్రపంచ మూత్రపిండాల దినం లబ్ధిదారులు.

బ్యాక్స్టర్ ప్రిసెనియస్ మెడికల్ కేర్

**ప్రెస్ సంప్రదింపులు:**

| **సోఫీ డ్యూపుస్** | **క్లెమెంటైన్ మార్టిని** |
|---|---|
| ప్రపంచ మూత్రపిండాల దినం ప్రచార అధికారి | పి.ఆర్ మేనేజర్, ఒగిల్వి పబ్లిక్ రిలేషన్స్ |
| ఈమెయిల్: sophie@worldkidneyday.org | ఈమెయిల్: clementine.martini@ogilvy.com |
| ఫోన్: +32 2808 0420 | మొబైల్: +32 475 333 946 |

abbvie AstraZeneca DANONE SANOFI RENAL